# ఎదురు చూడని రోజు

## శారదా అశోకవర్ధన్



**డి ఎమ్ ఎస్.** ఆఫీసు నుంచి పోస్టింగ్ ఆర్డర్స్‌తో తిరిగి వాస్తున్న గౌతమి హాస్పటల్ ఆవరణలోకి కాలుపెట్టేసరికి ఒక్కసారి వొళ్ళు పులకరించింది. ఏదో తెలియని, తీయని తన్మయత్వం పరవళ్ళు త్రొక్కుతోంది. తనూ స్టూడెంటుగా వున్నప్పుడు, ప్రాక్టికల్స్ కోసం ఈ హాస్పటలుకే వచ్చేది. హౌస్‌సర్జన్సీ కూడా ఇక్కడే చేసింది. ఇన్నేళ్ళుగా తనని ఆదరించిన ఈ ఆసు

ప్రతి ఆవరణనొదిలి పెట్టి, ఎక్కడికివెళ్ళ వలసి వొస్తుందో, ఎక్కడపోస్టింగ్ అవుతుందో అని భయపడుతూన్న గౌతమికి అదే ఆసుపత్రికి పోస్టింగ్‌ఆర్డర్స్‌రావటం పట్టలేని సంతోషం పరవశింపజేస్తోంది. ఒక్కసారిగా, గతస్మృతులు కళ్ళముందు కదలాడి, గతంలోకి లాక్కుపోయాయి.

* * *

ఆ రోజు ప్రాక్టికల్స్ కోసం హాస్పిటలుకి వెళ్ళారు. డాక్టరు రామరాజుగారు క్లాసులోవున్నారు. ప్రతీ వార్డుకీ తీసికెళ్ళి, ప్రతి కేసుగురించి చెబుతున్నారు. సీతారామరాజుగారు. ఆ బాచ్‌లో మొత్తం ఏడుగురు. మిగతాబాచెస్‌లో, ఆరుగురూ ఏడుగురు చొప్పున మొత్తం పాతికమంది హారిణి, సుచిత్ర తనూ ముగ్గురే గరల్స్ తమబాచ్‌లో. హారిణి, సుచిత్ర చేతులు కట్టుకుని ఒకరినొకరు అంటిపెట్టుకుని నడుస్తున్నారు. సురేష్, షాలిద్దరూప్రొఫెసర్ వెనకాలే నడుస్తున్నారు. మాధవ్, బాలకృష్ణ, ప్రొఫెసర్‌కంటె ముందేవార్డు చేరుకుని డాక్టరు చెప్పేది పూర్తిగా వినకుండానే ప్రశ్నలవర్షం కురిపిస్తున్నారు. గౌతమి వారువేసే ప్రశ్నలను డాక్టరుగారిచ్చే సమాధానాలను జాగ్రత్తగా విని నోట్ చేసుకుంటోంది. గౌతమినోట్‌చేసుకోవటం చూసి ఒకటికి రెండుసార్లు నిదానంగా చెబుతున్నారు. అతను చెబుతూన్నంతసేపూ, అందరికళ్ళూ అతనివంకా తనవంకే వున్నట్టు గమనించిన గౌతమి కొంచెం కంగారుపడింది. హారిణి సుచిత్రలకు దగ్గిరగాజరిగి నుంచుంది. తనచుట్టునికిని కూడా గమనించకుండా, ఏదో సంభాషణలో మునిగియున్న వారిద్దరినీ చూస్తే, ఆదోలా అనిపించింది గౌతమికి.

"మీరునోట్ చేసుకోవటం లేదేం?" అడిగిందిగౌతమి. నవ్వుతూ ఇద్దరూఆమె ముఖంలోకి చూశారు. ఆ చూపుల్లో ఏం సమాధానముందో కాని, మరి మాట్లాడలేకపోయింది గౌతమి.

"ఛీ....ఏం మనుషులు"అనుకుని తన నోట్స్‌పుస్తకం తిరగెయ్యటం మొదలు పెట్టింది. సాయంత్రం మూడింటికల్లా క్లాసు అయిపోయింది. అందరూ ఇళ్ళకు తిరిగి వెళుతున్నారు. కారుకోసం గేటు దగ్గరనుంచుంది గౌతమి.

"డాక్టర్‌గారు మనందరికీ చెబుతున్నారా, గౌతమి ఒక్కదానికే చెబుతున్నారా? అతనికళ్ళన్నీ ఆ అమ్మాయి మీదే వున్నాయి.

'ముసలాడికికూడా మంచిటేస్టేవుంది.'

"నువ్వెన్నైనాచెప్పు. ఆ మెకేసిఎవరూ చూడకుండా వుండలేరు."

"..............."

"షీ ఈజ్ ఎ వండర్‌ఫుల్ గరల్" అనినలుగురూ నాలుగురకాలుగా మాట్లాడుతూ వెళుతూన్న, మాధవ్, బాలకృష్ణ సురేష్, షా, లు గేటువగ్గర నుంచున్న గౌతమినిచూసి గతుక్కుమన్నారు. ఆమె విన్నదేమోనన్న అనుమానం అందరి గొంతులూ నొక్కేసింది.

"గుడ్‌మార్నింగ్ డాక్టర్. ఐయామ్ సారీ గుడ్ ఈవినింగ్ డాక్టర్ అన్నాడు మాధవ్.

"..............."

"ఇక్కడ నుంచున్నారేం? కారుకోసమా?" అడిగాడు బాలకృష్ణ.

"..............."

"హౌడూయూ లైక్ ది హాస్పిటల్ లైఫ్" అన్నాడు పాంటుజేబులో చేతులు పెట్టుకుంటూ సురేష్.

"అరే. బెఠింగేయార్. హౌలాంగ్ ... కాన్‌స్టాండ్" అన్నాడు షా.

వీరందరికి సమాధానం చెప్పేలోపునే తన కారొచ్చేసింది. నవ్వుతూ "గుడ్ బై" అంటు వెళ్ళి కారులో కూర్చుంది.

"గుడ్ బై" అంటూ దిగాలుపడి నుంచుండిపోయారు స్నేహితులు నలుగురూనూ

* * *

మరునాడుదయం క్లాసులోకి వెళుతూన్న గౌతమి "గుడ్ మార్నింగ్" అన్న గొంతు విని తిరిగిచూసింది. చిరునవ్వుతో మాధవ్. నిన్నటికీ ఇప్పటికీ అతని వేషంతో ఏంతో మార్పుంది. క్రాపును కిందికివంపి ముంగురులు నుదుటిమీద పడేలా దువ్వుకున్నాడు. తెల్లప్యాంటూ. తెల్లషర్టుపైన నల్లటి టై కట్టుకున్నాడు.

"గుడ్‌మార్నింగ్" డాక్టర్ మాధవ్" తిరిగి సంబోధించింది గౌతమి.

"గౌతమిగారూ! ఈ గులాబీ పువ్వు మా చెట్టుకి పూసింది. ఈ పువ్వు మీకు బాగుంటుందని తెచ్చాను. పువ్విస్తూ తన కళ్ళను చదవటానికి ప్రయత్నిస్తూ అన్నాడు మాధవ్.

"థాంక్యూ మాధవ్ గారూ. పువ్వు చాలా బాగుంది." అంది గౌతమి పువ్వు కేసి చూస్తూ. టైమయిపోవటం వల్ల ఇద్దరూ క్లాసురూంలోకి దారితీశారు;

చేతిలోని గులాబీరెక్కల నున్నదనం ఆనందాన్ని కలిగిస్తూ వుంటే, మనస్సు ఆలోచనా పరంపరలతోపరువులుతీస్తోంది.

"గులాబీ ఎంత అందంగా వుంది" ఈ సున్నితమైన రేకులూ, ఆహ్లాదాన్నిచ్చే రంగూ, మనస్సుని రంజింపజేస్తాయి. గులాబీ కన్నె లాంటిది. యౌవ్వనంలో వున్న కన్నెల సొంపుసొంపుల వొయ్యారాలు, సంసార నావలోపడి. మాతృత్వాన్ని పొందాక నశించిపోయినట్లే. గులాబీల గుబాళింపుల సౌరభ్యం, కొద్ది గంటలోనే వాడి నేలరాలిపోతుంది. మిగిలేది రేకులు లేని తొడిమ. కానీ వున్నకాస్సేపూ అందరి మనసుల్లోనూ ఉత్సాహాన్ని నింపుతుంది. మహారాజుల కంఠాలనీ సువాసినుల శిరోజాలనీఅలంకరిస్తుంది. ప్రేయసీ ప్రియులహృదయాలను రంజింపజేస్తుంది. పరమేశ్వరుని పాదాలను పూజిస్తుంది. కానీ ఇంత అందమైన పువ్వు వెనుక ఎన్ని ముళ్ళు? ఈ సున్నితమైన పుష్పాన్ని చూసే అన్ని ముళ్ళు ఊహించుకోలేనాలేము. ఏమిటో భగవంతుని సృష్టి. ఈ పువ్వుకీ మనిషి జీవితానికీ ఎంతో సన్నిహితత్వముంది. అనుకుంటూ ఆలోచిస్తూన్న గౌతమి "ఏమిటీ ఆలోచిస్తున్నారు అన్న ప్రశ్న విని ఉలిక్కిపడి తిరిగిచూసింది. గుటకలు మ్రింగుతూ

షేక్స్పియర్ పాఠం ముగించిన ఒకలెక్చరర్ "పాఠం అర్థంకాని వారుంటే లేచి నిలబడండి" అన్నాడు. కొన్నిక్షణాలు తరువాత విద్యార్థిలేచి లెక్చరర్ చెప్పినపాఠం తిరిగి చెప్ప ప్రయత్నించాడు. లెక్చరర్ చిరాకుగా "అర్థమయిందా?" అన్నాడు. అర్థమయింది కానిమీరు నిలబడ్డారు. అందుకే చెప్తున్నాను అన్నాడు. క్లాసంతా గొల్లుమంది.

—జనీస్ పెందుర్తి.

నుంచున్నాడు బాలకృష్ణ.

"ఏమీలేదు. ఈ గులాబీపువ్వు ఎంత అందంగావుందో అని చూస్తున్నాను.

"మాధవ్ ఇచ్చాడా"

"అవును."

"ఇంట్లో చెట్టు వుందిగదా అని ఇస్తే అయిపోయిందా? వాడికేం తెలుసు నేటి అభిరుచి. మోడరన్ టేస్టు లేదు. అనార్కలీ నుంచి, అసగనగా ఒక రాజుదాకా ప్రతివారూ గులాబీ పువ్వులద్వారా ప్రేమ వెల్లడించుకునేవాలే" అన్నాడు పెద్ద హీరోలా పోజుపెట్టి బాలకృష్ణ,

"ఏమిటి మీరనేది"—కోపంగా అరిచింది గౌతమి.

"అహ....ఏమీలేదు. మీరు కట్టుకున్న చీర ఊదారంగుది. మన గార్డెన్‌లో ఊదా రంగు డేలియాలు బోలెడు పూశాయి. అవైతే మాచింగ్‌గావుంటాయి. ఉండండి తెస్తానంటూ, వెళ్ళి ఒక పెద్ద ఊదారంగు డేలియా, తనచేతికిచ్చాడు.

"థాంక్యూ డాక్టర్ బాలకృష్ణ" అంటి పువ్వునందుకుంటూ గౌతమి. ఈలోపల హారిణి, సుచిత్రలు అటుకేసి రావటం చూసి, బాలకృష్ణ వొస్తానండి, మళ్ళీ కలుస్తా" అంటూ వెళ్ళిపోయాడు.

బాలకృష్ణ ప్రవర్తనకి నవ్వుకుంది. జీవితంలోసూటిగానడువలేని పిరికిపందలు అనుకుంది. అంతలోనే చేతిలోని డేలియా రెపరెపలాడింది. ఎంతఅందమైనపువ్వు. కానీ ఏం లాభం? దీనిస్థానం చెట్టుకైనా. అందమైనగదుల్లో రంగురంగుల వాజులోనూ, దీనికి రమణీ మణుల శిరోజాల నలంకరించే అదృష్టంకానీ. పరమేశ్వరుని పవిత్ర పాదాలను తాకే అర్హతకానీ లేదు. దూరంగా వుండి రంగు రంగుల వాజులలోంచి తన అందాన్ని ప్రదర్శించి అక్కడే వాడిపోయి, రాలిపోవటమే దాని జీవితం. మరెన్నో పూలు! గడ్డిపూలు. పుట్టినచోటే గిట్టిపోతాయి. పేరుకైనా జాడ తెలీకుండా. కానీ బురదలో పుట్టినా భగవత్సాన్నిధ్యాన్ని పొంది, లోకాన్ని

చూస్తుంది కలువ. ఎంత ఆశ్చర్యం. పుష్పం జీవితం రెండూ ఒక్కలాంటివే. రెండూ క్షణికం ఉద్రేకాన్ని, ఉల్లాసాన్ని కలిగించి, వడలిపోతాయి. అర్థంలేని గడ్డిపూలల్లా పుట్టటం సమసిపోవటం, వ్యర్థం. ముళ్ళలో పుట్టినా వెలుపలికివచ్చి,శృంగారపు వీధుల్లో నడయాడి ప్రియుని వెచ్చని కౌగిలిలో నలిగిపోయి, రేకులు రాలిపోగానే, నిర్దయంగా వూడ్చి విసిరివేయబడుతుంది గులాబి అది గులాబీ జీవితం. అంటరాని బురదలో పుట్టినా, తన విశిష్ట సౌందర్యం వల్ల, పరమేశ్వరుని శిరస్సునే అలంకరించిన కలువని, వాడిపోయిన పిదప, పరమేశ్వరాంకితమైనదని.ఎవ్వరూ తొక్కనిచోట వేస్తారు. పవిత్రమైన స్థానాన్ని తన విశిష్టమైన గుణ సంపదతో పొందగలిగింది కలువ. పుష్పాల్లోకెల్లా రాణీననిపించుకుంది.

అదీ జీవితమంటే. ఆలోచిస్తూన్న గౌతమికి. తల తిరిగినట్లయింది. కళ్ళలో నుండి అశ్రుబిందువులు జలజలారాలాయి ఎంతసేపయిందో అటొచ్చి, తనకేసే చూస్తూన్న రమేష్ చూపులకి తట్టుకోలేక అక్కడినుంచి వెళ్ళిపోయింది,

మనస్సంతా చెదిరినట్టయింది. క్లాసులో కూర్చున్నా పాఠాలు బుర్రకెక్కటం లేదు. చూసీచూడనట్టు చూడటం, చెవులు కొరుక్కోవటం, హరిణీసుచిత్రల ప్రవర్తన మరింత పిచ్చెక్కిస్తోంది. ఇతరులతో స్నేహంగా వుండలేక, వారిలో చైతన్యం లేక, వారిలోకమే వారిదిగా, ఎక్కడు న్నావే గౌంగళీ అంటే వేసిన చోటే వున్నానని, పుట్టినచోటైనా, పరిమళంలేని గడ్డిపూల తంతన్న మాట. మనస్సులోనే అసహ్యాన్ని వెళ్ళబుచ్చుకుంది గౌతమి. ఆలోచిస్తూ కూర్చున్న గౌతమికి, అందరూ వెళ్ళిపోతూవుంటే గాని క్లాసు అయిపోయిందని తెలీనేలేదు. ఆలోచనలతో బుర్ర వేడెక్కిపోతూవుంటే, గబ గబా క్లాసులో నుంచొచ్చి కారులో కూర్చుంది గౌతమి.

గేటుదగ్గర పడిగాపులు గాస్తూ నుంచున్న స్నేహబృందానికి, గౌతమి వెళ్ళటం బాధ కలిగించింది. కాస్సేపట్టికి ఏదో పనున్నాయని చెప్పి, నలుగురూ నాలుగు వైపులా విడిపోయారు.

పగలైతే సూర్యుని వేడికి అబద్ధం కూడా కరిగి పోతుందేమో! చంద్రుని చల్లదనాన్ని అదనుగా తీసుకుని, అన్యాయాలు, అక్రమాలు అన్నీ ఆ చల్లని వాడిలో జరుపుతారు.

పొద్దెక్కిన కొద్ది మాధవ్ ఆలోచనలుకూడా మత్తెక్కి గౌతమి దర్శనాన్ని కోరుతున్నాయి. తనకి తెలీకుండానే తన కాళ్ళు గులాబీమొక్కలవైపుదారితీశాయి. చెట్లకున్న పూలన్ని కోసి పొట్లం కట్టి నిలువుటద్దంలో తన ప్రతిబింబాన్ని మరీ మరీ చూసుకుని తృప్తిగా నవ్వుకుంటూ, బయలుదేరాడు మాధవ్.

* * *

ఆలోచనలతో అలసిపోయిన మెదడుకి వేడివేడి కాఫీ ఇచ్చి ఉపశమనం కలిగించింది గౌతమి.

గౌతమి సుమతీదేవికి అల్లారు ముద్దు బిడ్డ. చిన్నతనంలోనే తండ్రి పోవటం వల్ల, తండ్రి ఎలా వుంటాడో కూడా గౌతమికి తెలీదు. తల్లి చాలా తెలివైనది. భర్త పోయేటప్పటికి మిగిలినకాస్తి పాటి ఆస్తిని, వడ్డీలకిచ్చి కొంత షేర్లు పుచ్చుకుని కొంత ఉన్నదనాన్ని నాలుగింతలు చేసింది. డబ్బు పెరగటంతో పరపతి పెరిగింది. పరపతి పెరగటంతో అంతస్థు పెరిగింది. గౌతమి పెరిగి స్కూలుకి వెళ్ళటం మొదలు పెట్టినప్పటినుంచీ సుమతీదేవి సోషలువర్క్ అంటూ అన్ని పనులూ నెత్తినేసుకోవటం మొదలు పెట్టింది. దాంతో ఇంటిపట్టున వుండటం అరుదైపోయింది. స్త్రీ పురుషుల ఆకర్షణ ఇనుమూ అయస్కాంతాల వంటివి, విచ్చలవిడిగా తిరగడానికి అలవాటుపడిన స్త్రీ అసలు ఈ అయస్కాంతపు పరిధిలోకి రాకుండానే వుండాలి. ఏమాత్రం జారినా దేముడుకూడా ఆ శక్తినుండి వేరుచేయలేడేమో!

సుమతీదేవి జీవితంతో పోరాడి ఓడిపోయింది. ఏనాడైతే బయటికి కాలు పెట్టిందో, ధనపిపాసకి దాసోహం అందో, ఆనాడే తన శీలరక్షణ, ఆవశ్యకత తగ్గిపోయింది. రాజులు, జమీందారుల మధ్య పరపతి మరింత పెరిగింది. సంఘంలో తన స్థానం మరో మెట్టు పెరిగింది అనుకుంది అమాయకపు మగువ.

కాలచక్రం తిరుగుతోంది. గౌతమి యౌవ్వనంతో మిసమిస లాడుతోంది. సుమతీదేవి చుట్టూ తిరిగి గండుతుమ్మెదల దండు అటునుండి ఇటు మళ్ళింది. కాని యుక్తిపరురాలైన సుమతీదేవి జీవితంలో తనకి సంభవించిన ఓటమి తన కూతురికి సంభవించరాదని, చేనుకి కంచెలా అడ్డు నిలబడి తుమ్మెదలను తనే ఎదుర్కొని తోలేస్తోంది. కడుపుతీపి కన్న బిడ్డకు అంత రక్షణ నిస్తుంది కాబోలు.

* * *

కాఫీతాగి ఇలా పూలచెట్లవైపుకి వెళ్ళి తోటలో కూర్చుంది గౌతమి. సుమతీదేవి మామూలుగా తన పనిమీద ఎక్కడికో వెళ్ళింది.

"గౌతమిగారూ" అన్న పిలుపు విని ఆ హఠాత్ ఆగమనం ఎవరిదో తెలీక ఉలిక్కిపడి చూసింది.

"ఓ............మీరా...........రండి కూర్చోండి" అంది.

"ఇదిగో ఇవి తీసుకో గౌతమి.... దారిలో మంచి స్వీట్స్ కనబడితే నీ కోసం తెచ్చాను."

"నేనేమైనా చిన్నపిల్లనా?—స్వీట్స్ ఎందుకు తెచ్చారు బాలకృష్ణగారూ!.

"'పసిపిల్లలూ, ఆడవాళ్లూ దేముడితో సమానమన్నారు."

"మీ అభిమానానికి కృతజ్ఞురాలిని" అందినవ్వుతూ గౌతమి.

"మీరుఅంత పెదమాటలంటూవుంటే ఏమనాలో నాకుతెలీదు. ఆఫ్టర్ ఆల్ స్వీట్స్, అంత మాత్రానికేనా?" అన్నాడు నవ్వటానికి ప్రయత్నిస్తూ బాలకృష్ణ.

"గౌతమిగారూ! గౌతమిగారూ!"

"..........."

# "నిజం నిద్రలేవదేమో!"

ఆచార్య భావన్ ఎం.ఏ.

• • •

ప్రీతి శాలువాను కప్పుకొని
నిజం నిద్రపోతున్నది
నిప్పులుచెరిగే వెచ్చని
గురకలు తీస్తున్నది
నిస్తేజపుగాలిని పీలుస్తున్నది
నిర్వీర్యపు గాలిని విడుస్తున్నది
ఒంటరి మానవత్వం
మన్నుతిన్న పామై పోయింది
చెప్పుక్రింద తేలై పోయింధి
తుంటరి తనంతో....
దానవాగ్ని విజృంభించింది
మనిషి మనిషిని కాల్చింది
పైనుండి యివన్నీ చూస్తున్న
చుక్కలు
భయపడి పారిపోయాయి
అయినా నిజం నిద్రలేవలేదు
అసలు ఇక లేవదేమో!

"ఎవరో వచ్చివట్టున్నారే అన్నాడు విచారంగా బాలకృష్ణ.

"అవును. చూసొస్తానుండండి. అంటూ లేచింది గౌతమి.

"గుడ్ ఈవినింగ్ గౌతమ. ఇంట్లో ఎవరూ లేనట్టున్నారే?"

"గుడ్ ఈవినింగ్ మాధవ్. అమ్మ లేదు. ఏదోపనిమీద ఇప్పుడే బయటికి వెళ్ళింది.

"ఉదయం ఒక్క గులాబీపువ్వుని చూచే మురిసిపోయావ్. అప్పుడే అనుకున్నాను నీకుగులాబీలంటే ఇష్టమని. చెట్టు కున్న పువ్వులన్నీ కోసుకొచ్చాను ఇవిగో గౌతమి" అంటూపువ్వులుచేతిలో పెట్టాడు చేతిని తాకటానికి ప్రయత్నిస్తూ మాధవ్.

అన్నిగులాబీలు ఒక్కసారిచూచేటప్పటికి గౌతమి సంతోషం తోఉక్కిరిబిక్కిరయింది.

"థాంక్యూ మాధవ్ థాంక్యూ" అంది ఉత్సాహంగా.

"అంత మాత్రానికేనా?"

"మీ అభిమానానికి ధన్యవాదాలు. రండిఅలా తోటలో కూర్చుందాం" అంటూ దారితీసింది గౌతమి.

"బాలకృష్ణగారూ–మాధవ్‌గారు కూడా వచ్చారు అంది గౌతమి.

అంతవరకూ ఎవరొచ్చింది అని తొంగిచూస్తున్న బాలకృష్ణకి చచ్చినంత పనయింది. ఇలా జరుగుతుందని అనుకోని మాధవ్‌కికూడా పిడుగుపడ్డట్టయింది.

"హల్లో హలో, ఏమిటిలా వచ్చావ్" కసిగా అడిగాడు బాలకృష్ణ.

"ఆ.... ఏమీలేదు ఏమీతోచక అలా బయలుదేరి తిరిగితిరిగి ఇలావచ్చా.నువ్వే మిటిలా వచ్చావ్" అన్నాడు మాధవ్‌కోర చూపులుచూస్తూ–

"నేనూఅంతే" అన్నాడుపళ్ళు కొరుకుతూ నేనవ్వటానికి ప్రయత్నిస్తూబాలకృష్ణ.

కాలేజీలో భుజంభుజం రాసుకు తిరిగే స్నేహితులిరువురి సంభాషణ ఇంతముక్తసరిగా వుండేసరికి, ఆశ్చర్యంగా ఇరువురి వైపూ చూసింది గౌతమి.

ముగ్గురిమధ్యా నిశ్శబ్దం ఆవరించింది. ఏదో కలత వారి హృదయాలను కలచి వేస్తోంది.

నిశ్శబ్దాన్ని చీల్చుకుంటూ సుమతీదేవి గారి కారు రయ్‌మనొచ్చి గేటు ముందు ఆగింది. వెళ్ళొస్తాం గౌతమీ అంటూ లేచారు బాలకృష్ణ, మాధవ్‌లు.

"మా అమ్మగారు" పరిచయం చేసింది గౌతమి.

"నమస్కారం" ముక్తసరిగా అన్నాడు మాధవ్.

ఒక వెకిలినవ్వు నవ్వాడు బాలకృష్ణ. ఏడవలేక నవ్వినట్టు.

'కూర్చోండి వెళ్ళిపోతున్నారేం'అంది సుమతీదేవి, కుర్చీలు చూపిస్తూ.

"మేం వొచ్చి చాలా సేపయిందండీ ఒస్తాం" అన్నారు. ఇద్దరూ ఒకేసారు, ఒకరిమొహాలొకరు చూసుకుంటూ.

"సరేబాయ్స్. వెళ్ళిరండి. గుడ్‌నైట్ అంది సుమతీదేవి.

ఇద్దరూ ఒక్కదూకులోబయటపడ్డారు మూగవోయినట్టు ఇద్దరూ యాంత్రికంగా నడుస్తున్నారు.

రోడ్డుచివరి కొచ్చేటప్పటికి, షా కనబడి "ఎక్కడినుంచిబోయ్" అన్నాడువీరికేసి చూసి.

"ఆ అలా షికారుకెళ్ళాం అన్నారు ఇద్దరూ ఒక్కసారే.

"మరి నువ్వెక్కడికి"

"వీరు మానాన్నగారు. సుమతీదేవి గారమ్మాయి, మనక్లాసులో వుందనిచెబితే చూద్దాం రమ్మన్నారు. సుమతీదేవి నాన్నగారికి తెలుసట." అన్నాడు వారి నాన్నగారిని పరిచయంచేస్తూ షా.

బాలకృష్ణకీ. మాధవ్‌కీ నోటమాట రాలేదు. గుండెల్లోకుంపటి పెట్టినట్టయింది కానీ ఏం చెయ్యగలరు? కాళ్ళీడ్చుకుంటూ వెళ్ళిఇల్లు చేరుకున్నారు. ఆరాత్రికారాత్రి. ఒక్కరికీ కన్నుమూత పడలేదు. గౌతమి షాతో ఏంమాట్లాడిందో, పొద్దున్న కాలేజీకి వెళ్ళగానే తెలుసుకోవాలి. ఈ ఆలోచనలతో తెల్లవారిపోయింది. రోజుకన్న ముందుగానే స్నానాదులు ముగించుకుని చెట్టుకున్న గులాబీలన్నీకోసి పొట్లంకట్టి కాలేజీకి బయలుదేరాడు మాధవ్.

కాసంతా కలయజూశాడు. గౌతమి వొచ్చినట్టులేదు. వెళ్ళి కాలేజీ గేటుదగ్గర నుంచున్నాడు. కళ్ళల్లో వొత్తులేసుకుని గౌతమి రాకకోసం ఎదురు చూస్తూన్న మాధవ్ షా వీపు తట్టేటప్పటికి ఉలిక్కిపడ్డాడు.

ఇక్కడే నించున్నావేం మాధవ్ ? ఆప్యాయంగా అడిగాడు షా?

"ఏంలేదు." ముక్తసరిగా చెప్పాడు మాధవ్.

"రాత్రిరి నాన్నగారు చాలాసేపు కూర్చున్నారు, గౌతమిచేత పాడించారు. ఆరె. క్యా అచ్ఛా గాతా హైయార్" చెప్పుకుపోతున్నాడు షా.

అగె. చెప్పటం మరచా. ఉన్నట్టుండి గౌతమికి జ్వరం వచ్చింది. వాళ్ళ మమ్మీ ఇవ్వాళ కాలేజీకి పంపించనంది"

ఈ మాటలు వినగానే మాధవ్‌కి గుండెల్లో కత్తితో పొడిచినట్టయింది. చేతిలోని గులాబీల పొట్లం వెక్కిరిస్తున్నట్టయింది. విసిరి పారెయ్యాలనుకున్నాడు. అటు అటువైపే వొస్తున్నహరిణి" అబ్బో చాలా పూలు తెచ్చారే" అనేటప్పటికి "అవును ఇవ్వాళ మా ఇంట్లో తెగ పూశాయి. అందరూపంచుకోండి" అంటూ పొట్లం హరిణిచేతిలో పెట్టేడు.

హరిణి చేతిలోని గులాబీలు చూసి బాలకృష్ణ గతుక్కుమన్నాడు. "మాధవ్ వీళ్ళతో కూడా మొదలెట్టాడన్నమాట. సరే నేనూ చూస్తా" అనుకుని, హరిణీ సుచిత్రలలో సంభాషణ మొదలెట్టాడు,

కొందరు పురుషులు విలాసాలలో పైచెయ్యి అనిపించుకోవటంలో అర్థం లేని గర్వాన్ని పొందుతారు

అదేమాదిరిగా స్త్రీలలోగూడా, ఎదుటివారిని సినిమా స్టారులా తయారయిందనో ఆ అమ్మాయి మరీ సోషల్‌గా వుంటుందనో. అసమానం చెవులు కొరుక్కునే పెద్దమనుష్యులు, వారికేఆఅవకాశంవొస్తే పంజరంలోనుండి విడుదల పొందిన చిలకలా, అంతకు రెట్టింపు తయారవుతారు. హరిణీ, సుచిత్రలూ, రోజా, గౌతమి అందరితోనూ చనువుగా వుంటుందని, ఆక్షేపించేవారు. ఈ రోజు బాలకృష్ణ పలకరించేసరికి, గుక్క తిప్పుకోకుండా కబుర్లలో బడిపోయారు.

వికలమైన మనస్సుతో క్లాసులోకూర్చున్నాడు మాధవ్. పాఠాలేమీ బుర్రకెక్కక పోయేసరికి, శెలవుపెట్టి బయటికి వెళ్ళిపోయాడు

కళ్ళు గౌతమిని చూడాలని కోరుతున్నాయి. కాళ్ళు అనుకోకుండానే, గౌతమి ఇంటివైపు దారితీశాయి.

ఇంట్లో ఎవరూ లేరు. గౌతమిఒక్కత్తే పడుకునుంది. మాధవ్‌ని చూడగానే లేచి కూర్చుని "రండి డాక్టర్ మాధవ్ కూర్చోండి" అంది నవ్వుతూ.

"మాధవ్ పక్కనే వున్న కుర్చీని మంచం దగ్గిరగా లాక్కుని కూర్చున్నాడు.

"ఎలావుంది గౌతమీ. నీకు జ్వరమొచ్చిందని తెలిసి నిన్ను చూడాలని చెప్పి, కాలేజీకి సెలవుపెట్టి వొచ్చాను."

"థాంక్యూమాధవ్.మీరలావున్నారేం? కళ్ళన్నీ ఎర్రగా వున్నాయి."

"ఏమీలేదు. నాకూ ఒంట్లో బాగాలేదు బహుశః జ్వరం వొచ్చివుంటుంది.

రోజంతా ఉపవాసం వుండి, ఎన్నో తినాలనుకుంటాం, తీరా భోజనం దగ్గిర కొచ్చేసరికి మామూలుగా తిన్నంతకూడా తినం.

ఎన్నో చెప్పాలనుకున్న మాధవ్,

ఏమీ చెప్పలేక ఊరికే కూర్చున్నాడు.

"ఏమిటి దీర్ఘంగా ఆలోచిస్తున్నారు" నిశ్శబ్దాన్ని చీల్చుకుంటూ గౌతమిఅడిగింది

"ఏమీలేదు. కనబడ్డ దేవిని కళ్ళారా చూస్తున్నాను. "అన్నాడుమాధవ్ గౌతమి కళ్ళల్లోకి జవాబుకోసంచూస్తూ. "గౌతమి చిరునవ్వునవ్వింది, పొగిడినప్పుడు నవ్వితే అంగీకార సూచకంగా అర్థం చేసుకునే మొగవారు. ఇదే అదననుకుని, "గౌతమీ ........ఎన్నాళ్ళనుంచోనీతో ఏకాంతంగా ఎన్నో విషయాలు చెప్పాలనుకున్నాను. నువ్వేమీ అనుకోవు కదూ?....

"చెప్పండి మాధవ్‌గారూ, మనస్సు విప్పిమాట్లాడితే,మనోవేదన కొంతవరకూ తగ్గుతుంది. మీరు దేనిగురించో తీవ్రంగా ఆలోచిస్తున్నట్టున్నారు." అంది గౌతమి సరిగ్గా కూర్చుని వినడానికి సిద్ధమయినట్టు

"వివాహ విషయంలో నాకు తగిన భాగస్వామిని నేనుఎన్నుకుంటాను అంటే మా తల్లిదండ్రులు ఒప్పుకోవటం లేదు. అది తప్పా? మీరే చెప్పండి."

"ఎంతమాత్రమూ కాదు. మీ అభిప్రాయమే నా అభిప్రాయము.జీవితాంతం కలిసుండవలసిన స్త్రీ పురుషులు, వారికి నచ్చినవారినిఎన్నుకోవటం తప్పుకాదుకదా నన్నడిగితే ఎంతో అవసరమంటాను." ఉద్రేకంగా అంది గౌతమి.

"కరెక్టు సరిగ్గా నా ఐడియా కూడా అంతే" "అరె. ఉండండి కాఫీ అయినా ఇవ్వకుండా మాట్లాడుతున్నాను" అంటూ మంచందిగి, వంటయింట్లోకి వెళ్ళి పని పిల్లకి రెండుకప్పులు కాఫీ చెయ్యమని చెప్పొచ్చి కూర్చుంది గౌతమి.

మాధవ్ పెద్ద అందగాడు కాకపోయినా స్ఫురద్రూపి అనే చెప్పొచ్చు. తనకేసి తదేకంగా చూస్తున్న మాధవ్ ఆ క్షణంలో గౌతమి కళ్ళకి మన్మధుడి లాగే కనిపించాడు.

మనస్సులోనే నవ్వుకుంది.

"గౌతమీ నువ్వంటే నాకెంతో యిష్టం" అన్నాడు మాధవ్ కుర్చీలో అటునుంచి ఇటు తిరిగి కూర్చుంటూ. అంతలో పని పిల్ల కాఫీ తేవటంవల్ల, గౌతమి కప్పు నందుకుని, ఒకటి తనదగ్గర పెట్టుకుని, మరొకటి మాధవ్ కందించింది. ఉరకలు వేసే ఉత్సాహాన్ని నిలద్రొక్కుకోలేక, కప్పుతోపాటు చెయ్యి పట్టుకున్నాడు మాధవ్. ఇంతలో సుమతీదేవి కారు శబ్దం కాగానే, ఇద్దరూ కాఫీలుత్రాగుతూ కూర్చున్నారు.

"గౌతమీ జ్వరంలేదా కూర్చున్నావ్" అంటూ సుమతీదేవి నుదుటిమీద చెయ్యి వేసి చూసింది, "లేదు మమ్మీ తగ్గిపోయింది. రేపటినుంచీ కాలేజీకి వెళ్తాను అంది.

"మాధవ్ నువ్విక్కడే భోంచెయ్యి బాబూ" అంది సుమతీదేవి, మాధవ్‌కేసి తిరిగి.

గౌతమి నవ్వుతూ "అవునుమాధవ్" అంది.

"సరే" అన్నాడు మాధవ్ సంతోషంతో ఉక్కిరిబిక్కిరి అవుతూ....

* * *

కాలెండర్లో మరో మూడు పేజీలు

తిరిగాయి. పుష్యమాసం వెళ్ళి మాఘం ప్రవేశించింది. వర్షాకాలంలో చిగిర్చిన చెట్లు, మాఘంలో మొగ్గతొడుగుతాయి. యువతీ యువకుల వెచ్చని కోరికలు కూడా మధుమాసపు తీయని ఊహలలో కమ్మనికలలు కంటూ వుంటాయి.

గౌతమీ, మాధవ్‌ల స్నేహలత సరి కొత్త లేతచిగుళ్ళతో పచ్చగా పాకింది. సినిమాలు, పిక్‌నిక్ ఒకటేమిటి. మాధవ్ కేరాఫ్ సుమతీదేవిగారిల్లు అంటూ గొల్లుమన్నారు కాలేజీ అంతా.

"మాధవ్ గౌతమి ఫ్రెండా, సుమతీ దేవిఫ్రెండా. హి హి హి.... నవ్వుతూ అన్నాడు బాలకృష్ణ.

"ఈపూట క్లాసులేదా? ఇక్కడినుంచున్నావేం" అడిగాడు సురేష్ మెడమీద వేసుకున్న స్టెతస్కోపుతీసి బాగులోపెడుతూ

"ఎందుకులేదూ. ఒక్కగౌతమీ మాధవ్‌లకుతప్ప. మిగిలిన వారందరికీ వుంది. హిహిహీ" అన్నాడు బాలకృష్ణ. "ఏం? పెళ్ళయిపోయిందా?" అటుకేసి వొస్తున్న హారిణీ సుచిత్రలు ఒక్కసారే అడిగారు.

"కాకపోతే మాత్రమేం? విలాసాలకీ కులాసాలని ఏమీలోటు లేదుగా." రుమాలుతో మొహం తుడుచుకుంటూ అన్నాడు బాలకృష్ణ.

అంతలోనే డాక్టరు రామరాజుగారు క్లాసురూంలోకి వెళ్ళటంచూసి అందరూ క్లాసులోకి దారితీశారు. గౌతమీ,మాధవ్‌లు క్లాసులో కూర్చుండడం చూసి గతుక్కుమన్నారందరూనూ.

ఎలాగో క్లాసయ్యిందనిపించారు. వెలుపలికొస్తూన్న మాధవ్‌ను చుట్టేశారు. బాలకృష్ణ, షా. "షాదీఎప్పుడుయింకా" అడిగాడు షా.

"ఎవరికి?" అడిగాడుమాధవ్.

"బాగుంది. ఇంకెవరికినీకూ"అన్నాడు బాలకృష్ణ.

"చాల్లెండి. మీకేమైనా మతిపోయిందా ఫైనలియర్ అయ్యేదాకా అప్రసక్తే లేవదన్నాను యింట్లో" అన్నాడు మాధవ్ సీరియస్‌గా.

"గౌతమికూడా అంతేనానా" కసిగా అడిగాడు.

## గడియారాల షాపు

ఒక పల్లెటూరు మనిషి గడియారాల షాపుకు కెళ్ళి మంచి గడియారం కొనాలమ కొని అంతా వెదకుతున్నాడు. "ఏమిటయ్యా? ఏం కావాలి? అన్నాడు కొట్టు యజమాని "వెదవది ఏగడియారం కొందామనా అన్నీ తప్పు టైములే చూపుతున్న యేమయ్యా" అంటూ ఇంకో షాపుకు దారి తీశాడు.

—మాష్టార్ జీ.

"ఏమో. తనసంగతి నాకేం తెలుసు" మరింత సీరియస్‌గా అన్నాడు మాధవ్.

"అహహహహహ" అంటూ వెకిలిగా నవ్వాడు బాలకృష్ణ.

"ఏమిటా అర్థంలేని నవ్వు అరిచాడు మాధవ్.

"లేకపోతే ఏమిటి? క్షీరము నీరులా కలిసిపోయి ప్రతిసినిమా హాల్లోనూ, ప్రతీ కాఫీహోటల్లోనూ తిరిగే మీరు. ఆమె సంగతినాకేంతెలుసూ అంటేనవ్వొస్తోంది అన్నాడు మరింత నొక్కిచెబుతూ బాలకృష్ణ.

"బాగుంది. కలిసి సినిమా చూసినంత మాత్రాన, కాఫీ త్రాగినంతమాత్రాన, పెళ్ళిచేసుకోవాలనుందా? అల్లాగైతే చట్టానికి విరుద్ధంగా ఎందర్ని చేసుకోవలసొస్తుందో? అందమైన పువ్వుచుట్టూ భ్రమరాలెన్నో తిరుగుతాయి. వాటిల్లో గండుతుమ్మెద ఏదైనా వుంటే, మిగతా వాటిని చేరనీయకుండా, చూసుకుంటూ. రేకులలోని మకరందాన్ని! పుప్పొడి తీయదనాన్ని ఒక్కర్తే అనుభవిస్తుంది. పుప్పొడి రాలిపోయి, రేకులు వాడిపోగానే, మరో పువ్వును వెతుక్కుంటూ వెళ్ళిపోతుంది. అంతేగానీ, రాలిపోయిన పువ్వుకోసం చచ్చిపోదుగా? ఇంతకీ నేను గౌతమిని చేసుకుంటానని ఎలా అనుకున్నారు. పెళ్ళికి కావలసింది అందం ఒక్కటేకాదు. అదీ కులాసాలకి మాత్రమే కుటుంబం, సాంప్రదాయం, ఈ రెండింటి పైనే ఆధారపడివుంది. సంఘంలో స్థానం గౌతమికి ఈ రెండూ లేవు. సుమతీదేవి గారి చరిత్ర ఎవరికి తెలియనిది. అటువంటివారితో వియ్యం మా తల్లిదండ్రులకేంతమాత్రమూ ఇష్టముండదు" చకచక చెప్పేసి విసురుగా వెళ్ళిపోయాడుమాధవ్.

షా, బాలకృష్ణలు కళ్ళప్పగించి చూస్తూ నించున్నారు. తమ చెవులని తామే నమ్మలేక.

వీరిమాటలు వినిపించి తలుపుచాటున నుంచుని సంభాషణంతా విన్న గౌతమికి తలతిరిగి పోయింది. తననితానే నమ్మలేక పోయింది. తనకోసం పడిగాపులు గాస్తూ, తన చెప్పులు కూడా నెత్తినపెట్టుకు తిరిగే మాధవ్, 'నువ్వే నా ప్రపంచం గౌతమి' అని జవాబుకోసం నిక్కినిక్కి చూసే మాధవ్, మమతా, మానవతా ముందు కులాలూ, మతాలు, మాసిపోవాలి గౌతమి అనే మాధవ్, తనచాటున ఇంత నీచంగా మాట్లాడుతూవుంటే హృదయం కుతకుతలాడింది. ఛీ,గులాబీఅని మోసపోయాను. కాదు. ముళ్ళు. అన్నీ ముళ్ళే అనుకుంది. కళ్ళు చీకట్లు కమ్మాయి. గుండె దడ ఎక్కింది. తల తిరిగిపోయింది. పడిపోకుండా ఏదైనా పట్టుకుందాం అనుకుంటూనే, వాలిపోయింది.

• • •

కళ్ళు తెరిచేటప్పటికి మంచినీళ్ళ గ్లాసుతో సురేష్ మంచునున్నాడు. "గౌతమి, మంచినీళ్ళు త్రాగు." గ్లాసును నోటికందించాడు.

గౌతమి, చుట్టూ చూసోంది. ఆ భావాన్ని గ్రహించిన సురేష్ "ఎవ్వరూ లేరులే గౌతమీ. అందరూ వెళ్ళిపోయారు నేనూ వెళ్తామనుకుంటూ. నువ్వు తలుపు చాటున దాక్కోటంచూసివుండిపోయాను. అంతలోనే నువ్వు పడిపోవటం జరిగింది.

"సురేష్, నేను జీవితంలో ఓడిపోయాను."

"లేదు గౌతమి. గెలిచావు. పువ్వు అని భ్రమించి ముళ్ళకంపలో చిక్కుకుని గాయపడకముందే భ్రమ అని గ్రహించావు."

"సురేష్, నీలో ఇంత మంచితనముందని, ఊహించనైనా లేకపోయినందుకు సిగ్గుపడుతున్నాను. కనీసం పలకరించటానికైనా ప్రయత్నించని నన్ను తలుచుకుంటే నాకే అసహ్యం వేస్తోంది. క్షమించు సురేష్." వేడుకుంటున్నట్టున్నాయా చూపులు.

గౌతమీ. ఇందులో నీ తప్పేమీ లేదు. నా పేద చూసి నేనే భయపడి నీనుండి దూరంగా వుంటూ వచ్చాను.

"నేనొక బీద కుటుంబంలో జన్మించాను. మా తండ్రి నా చిన్నతనంలోనే కాలం చేశారు. మా అమ్మ ఊడిగాలు చేసుకుంటూ నన్నింతవాడ్ని చేసింది. నీ హోదా, నీ అంతస్తు, నీతో స్నేహం కూడా నాకు సింహస్వప్నమే." తలవంచుకుని మాట్లాడుతున్నాడు సురేష్.

## టోపీ

గాంధీటోపి పెట్టుకున్న దేశ నాయకుడితో కొడుకు యిలా అన్నాడు: "వాడికి టోపీవేస్తాను. వీడికి వేస్తాను అంటున్నావు; నీకు టోపీ ఎవరు వేశారు నాన్నా?" అని అడిగినాడు.

"మీ అమ్మ వేసిందిరాఅన్నాడు పాపం ఆ నాయకుడు.

—మాస్టార్ జీ

గౌతమి మనస్సు తేలిక పడింది. జీవితంలో ఏదో నిప్పులాంటి నిగూఢ సత్యాన్ని తెలుసుకున్నట్టు ఆనందంతో హృదయం పరవళ్ళు త్రొక్కింది.

"ఏడుస్తున్నావా, గౌతమీ? నన్ను క్షమించు. నా గాథ చెప్పుకుని నీ మనస్సు కష్టపెట్టినందుకు.

"ఏడవటం లేదు సురేష్. ఆనందిస్తున్నాను.

బురదలో పుట్టినా. కమలం భగవంతుని శిరస్సు నధిష్టిస్తుంది. లక్ష్మీదేవికి ఆసనమైన నీ హృదయం. అందులోనాకే స్థానం వుంది. నాకే స్థానముంది సురేష్" ఉత్సాహంతో అతని చేతులలో తన

చేతులుంచింది గౌతమి.

"గౌతమీ" దూరంగా జరిగాడు సురేష్.

"అవును సురేష్. నేడు నాజీవితంలో పండుగరోజు. నా హృదయసరోవరంలో వెయ్యి తామరలు ఒక్కసారిగా విచ్చుకున్నాయి. కోటివీణలు నా చెవుల్లో మంగళగీతాలు మ్రోగిస్తున్నాయి. కోటి కోట్ల సూర్యుల కాంతి, నా అంధకారాన్ని పారద్రోలాయి. నా నవనాడులూ, ప్రాణేశ్వరుని పలుకులతో పులకించిపోతున్నాయి ఈ వెచ్చని కన్నీళ్ళు నా హృదయంలోని మలినాన్ని కడిగి వైచి పవిత్రం చేశాయి. అందుకో సురేష్, సంకోచించకు." నిశ్చలంగా చెప్పకుపోతోందిగౌతమి.

సురేష్ కళ్ళు సంతోషంతో తళతళా మెరిసిపోయాయి. ఆనందంతో పులకరించే హృదయాన్ని కదపలేక, కళ్ళతోనే సమాధానమిచ్చాడు సురేష్.

* * *

నాడు మిస్. గౌతమి మాత్రమే. నేడు శ్రీమతి సురేష్‌గా, అదే హాస్పటల్‌కి ఉద్యోగరీత్యా రావటం విచిత్రానుభూతు కలిగిస్తూవుంటే, నడచివెళ్ళులోందిగౌతమి. ఆలోచనలతో మునిగిపోయి సూపరెంటెండెంట్ గదిదాటివెళ్ళిపోయిన గౌతమి తన పరధ్యానానికి నవ్వుకుంటూ, వెనక్కి తిరిగింది.

అందరూ తలో వూళ్ళోనూ వున్నారు. సురేష్ మాత్రం స్వంతగా ప్రాక్టీసు పెట్టుకున్నాడు.

సూపరింటెండెంట్ గది స్ప్రింగ్ డోరు తెరచి లోనికిపోయిన గౌతమి ఒక్కనిమిషం తన కళ్ళను తానే నమ్మలేకపోయింది.

చిరునవ్వుతో డా. సీతారామరాజు "కమిన్ డా. గౌతమి. నిన్ననే డా.పాల్ ట్రాన్స్‌ఫర్ అయ్యారు. నాకు ప్రమోషనొచ్చింది" అన్నారు.

"కంగ్రాచ్యులేషన్స్ డాక్టర్" అంది ఎలాగో, గత స్మృతులకు బంధంవేసి.

ఈరోజుకోసం తను ఎదురు చూడకపోయినా ఈ ఘటనవల్ల ఏదో తెలియని ఆనందం, మైమరిపింపజేస్తోంది. చిరునవ్వుతో ఆహ్వానిస్తూన్న రామరాజుగారికెదురుగా కుర్చీలో కూర్చుంది. వొద్దన్నా ప్రవాహంలా పొంగుకొస్తూన్న ఆలోచనలకి బ్రేక్‌వేస్తూ. ★

---

భర్త భార్యతో : మన బేబీకి స్నానం చేయించటానికి ముందు ఇరవై పౌన్లు, స్నానం చేయించిన తర్వాత 15 పౌన్లు బరువు వున్నది. ఎందుకంటావ్ ?

—'హంస'

---